Regd. No. M. 3815

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు ఆంధ్ర వార్తా పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కను ● స్వభాను ఆషాఢ బ. ౨ ● సోమవారము ● సంచిక ౫౧

సిసిలీలో ౧౦వ భాగము బ్రిటిషుపక్షసేనల వశమైనది

అసలు జర్మను సేనలు ఇప్పుడే వచ్చుచున్నవి.

ఇంతవరకు ఇటలీయులే ఎక్కువగా పోరాడిరి

సిసిలీ

సిసిలీలో బ్రిటిషువారి సేనలు తూర్పుభాగమునను, అమెరికనుల సేనలు పడమటి భాగమునను దిగి ముందుకు పోవుచుండినట్లు గతసంచికలో చూచియున్నాము. అటుతర్వాత జూలై ౧౧, ౧౨, ౧౩, ౧౪, ౧౫ తేదులలో జరిగిన సమాచారములను ఇప్పుడు తెలిసికొందము.

బ్రిటిషువారిసేన ౯ జూలై ౧౦ తేదిరాత్రి ... సిసిలీ తూర్పు సముద్రతీరమునందే పెద్ద ఇటాలీ నౌకాస్థానమును సైరాక్యూజును ఆక్రమించినవి. ... [illegible]

... నైఋతి భాగమున బ్రిటిషు సేనలలో ... [illegible]

సిసిలీ పడమటి భాగమందు అమెరికనుల సేనలు ... [illegible]

[illegible]

నేటి రాత్రి! చూడండి! నేటి రాత్రి!

రెండువేల సంవత్సరాల క్రిందట కావేరి పూం పట్టణంలో చోళరాజులూ, మధురానగరంలో పాండ్యరాజులు పరిపాలన సాగిస్తూ వున్నరోజులవి. చోళరాజధానిలో కోవలన్ గొప్ప ఓడవర్తకుడు, యువకుడు, రూపవంతుడు, అతని భార్య కణ్ణకి మహాపతివ్రత. వారిది చక్కటి అనుకూలదాంపత్యము కాని ఇట్లుండగా కోవలన్ మాధవి అను లావణ్యవతివలలో చిక్కుకొని ఇంటిలోని ధనమంతయు తుదకు భార్యమంగళసూత్రముతప్ప మిగిలినవన్నియు మాధవి ఇంటి చేరెను. ఆ సంవత్సరము ఓడలు మునిగిపోయి వ్యాపారములో కూడా నష్టము వచ్చెను.

అఖరుకు తెలివివచ్చింది మరల క్రొత్తవ్యాపారముకొరకు భార్యాభర్తలు మధురానగరము వెళ్లుతారు, భర్త మంజీరము నమ్ముటకుగాను బజారుకు వెళ్లాడు. అక్కడ అదివరకే రాణిగారి మంజీరము స్వర్ణకారునిచే అపహరించబడి యుండెను. ఇక్కడ కోవలన్ పట్టుబడి విచారణలేకుండ చంపబడుట ఈవార్త కణ్ణకికి తెలిసెను ఆపతివ్రతాశిరోమణిలోనుంచి జనించినరోషాగ్ని ప్రళయతాండవముగా పరిణమించి మధురానగరాన్నే మంటగలిపించి. మధురకు పశ్చిమముగానున్న "మురుగవేల్" పర్వతంమీద భర్త సాన్నిధ్యమున కణ్ణకి దేవతా విగ్రహంగా వెలిసి పత్నీదేవి అన్న పేరుతో దక్షిణదేశంలో నేటికిగూడా ఆరాధనలు పొందుతూ వున్న

సారథివారి
★ పత్ని ★

దర్శకుడు—గూడవల్లి రామబ్రహ్మం

నటీనటులు—ఋశేంద్రమణి, హైమవతి, సి. హెచ్. నారాయణరావు, సరసీరుహారాణి, కమల అన్నపూర్ణ, సూర్యప్రకాశరావు

దయచేసి
గమనించండి

'మా టూరింగుటాకీసు'ను ప్రస్తుతమున్నచోటినుండి ... వెనుక ... మార్చుచున్నాము

19 జులై 43 సోమవారమునుండి మార్చుచున్నాము

ఆర్గోస టూరింగ్ టాకీస్

హైదరాబాదు దక్షిణ.

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర ఆషాఢ బ॥ ౨ సోమవారము

అధిక లాభాల పన్ను

హైదరాబాదు ప్రభుత్వమువారు అధికలాభాలపన్నును విధింపదలచినారు. దానిఫలితము ఈసరికే [illegible] తెలియనే తెలియగలదు. అధికలాభాలపన్ను అంటేయేమో వారికే తెలిసినారు ఆవివరాలు నే మిదివరకే ప్రకటించినాము ఏడాదికి ౫౦౦౦౦ రూపాయలు మించిన లాభాలుపొందిన వారికే ఈశాసనము వర్తించును, దాన్నిబట్టి కొన్ని వదంతులుబయలుదేరెను. రైతుల భూములపైకూడా ఎకరాకుఅర్థరూపాయి ప్రకారంపన్ను హెచ్చింతురటకదా అని, కార్యాలయము మాలో పలువురు విచారించినారు. ఇప్పటివిత్తు శాసనము [illegible] స్పష్టముగా తెలిపినారు.

జాగీర్దారుల ఆదాయంపైన, వ్యవసాయము [illegible] భూస్వాములపైన వకీళ్లు వైద్యులు ప్రభుత్వాధికారులు మున్నగు వారి ఆదాయముపైన్ను [illegible]

కావున రైతులుభయపడవలసినపనిలేదు. అయితే అధికలాభాలపన్ను(అ.లా.ప) వలన ఏమిసౌకర్యమున్నది ప్రభుత్వానికి ఏటేటా [illegible] తెలిపినారు అట్టిమొత్తాన్ని ఏమిచేస్తారు.చిన్న జీతాలు [illegible] సర్కారీనౌకర్లకు, సిపాయిలకు [illegible] జీతా లెక్కువ చేసినవారికి [illegible] ఆగువ ధాన్యపు దుకాణాలు పెట్టించి అమ్మకర [illegible] ఆదేమంతగా లాభకారి యగునట్లు కానరాదు. అగ్గువ దుకాణాలు నగరాలకు పట్టణాలకే ఉండు [illegible] ఎవరు పెట్టుతారు ఎవరడుగుతారు! చక్కెర పట్టణాలకు కేవనుఅగుచుండె. [illegible] జిల్లాలకని కొంత పంపితాలూకా జిల్లాఅధికారులకు వకీళ్లకు డాక్టర్లకు మున్నగు ధనికులకే ఎక్కువగాచెందును. గ్రామాలలో కేవనింగుఅగుచున్నదా? లేనప్పుడు మారిగోడు ఎవ్వరు విచారింపుతారు.

కావున అగ్గువ దుకాణాలురాష్ట్రములో [illegible] మందిలో ౧౦ లక్షల మందికైనా ఆదుకోలేవని తలతుము. ఇక సర్కారీనౌకర్ల జీతాలహెచ్చింపు, వారికిదివరకే హెచ్చించినారు. ఇంకా హెచ్చింపుటకు బజెటులో లక్షలమొత్తం ప్రక్కకు తీసిపెట్టినారు. ఇంకాచాలదంటే అ.లా.ప. మాత్రమే ప్రభుత్వానికిదొరకెనా? గజెటెడ్ అధికారులు తమజీతాలను నూటికి [illegible] పరకు తగ్గించుకొని దయచేసినను [illegible] [illegible] ఇంత మాత్రానికై వ్యాపారాలను ఎందుకు [illegible] పడవలెను. పెన్షనుదారులకుఎక్కువ పైకంమునుపాం చేదాక్కలేదు. [illegible] ఇచ్చిందే ఎక్కువ, పెన్షను [illegible] ఇంగ్లీషువారు [illegible] సర్కారీనౌకరి. ప్రైవేటు నౌకరి [illegible] ప్రైవేటు నౌకర్లకులేని సౌకర్యాలు వీరికెందుకుండవలెను.

[illegible] సర్కారీ బదనికలు. వారుసర్కారీ(అనగా ప్రజల) ద్రవ్యమునుహారకి అనుభవించు చుందురు. అదే తీసివేయవలసియుండెను. దానికిమారుగా [illegible] ఇంకాయెక్కువ ఆలోచిస్తున్నారు. ఈవిధముగా [illegible] లక్షల అ. లా. ప. ద్రవ్యము సద్వినియోగమగునని అనుకొనవీలు లేదు.

[illegible] కోరినారు? కొన్నిప్రముఖ పత్రికలు, ప్రజాహిత సంస్థలున్నూ కోరినట్లుగా [illegible] ప్రభుత్వము వారు ఇట్టివాటి అభిప్రాయాలకు విలువనిచ్చుచున్నారని మే మెరుగుదుము. కాని ఇవేపత్రికలు ఇవే సంస్థలుఎన్నియో యితరముఖ్యసమస్యలపై అభిప్రాయాలిచ్చియుండెను. ఉదాహరణార్థము కొన్నింటినే చూపింతుము. వాగ్బంధశాసనము రద్దుకావలెను. ముల్కీభాషలగు ఆంధ్ర కన్నడ మరాటీలకు ఉర్దూకన్న ప్రాముఖ్యముండవలెను. బాధ్యతాయుత ప్రభుత్వముకావలెను. ఇట్టివెన్నో అడిగెను అందొకటైనా నెరవేరెనా?

బ్రిటిషిండియాలో అ. లా. ప. వసూలుచేస్తున్నారుకదా. మేమంత చేయుము తక్కువగానే వసూలుచేస్తామంటున్నారు ప్రభుత్వమువారు. బ్రిటిషిండియాలో ఏశాసనమైతే ఆశాసనం అంతపూర్తిగా లేకున్నా కాస్తతక్కువగానైనా ఇక్కడ చేయుచున్నారా? చేయనప్పుడీ తర్కమెందుకు లేవదీయవలెను.

అయితే వ్యాపారులు బలిసిపోయినారు, బలిసేవారు తెగబలిస్తే బాగుంటుందా? అని అర్థమిచ్చే వాదనను ప్రభుత్వమువారు చేయుచున్నారు. హైదరాబాదు పన్నులవిధానము అనాదినుండి యెట్లుండినది? బీదలైన రైతులు కూలీలైన కార్మికులు దున్ని, పండించి [illegible] సర్కారీకోశాన్ని నింపుతూవచ్చినారు. జాగీర్దారులేమిపన్నులిచ్చిరి? సర్వసౌకర్యాలతో విభాజమానులైనసర్కారీవర్గ్యులేమిఇచ్చినారు. వ్యాపారులేమిచ్చినారు. అందుచేతనే రైతులపన్ను తగ్గించి వ్యాపారులకు ఆదాయముపన్ను తగిలించండి అని ప్రముఖపత్రికలు కొన్ని, ప్రజాసంస్థలున్నూ, కోరెను. దానికేమిన్ని ఫలితంలేకపోయింది. అయితే యింత దూరము వేలు లక్షలు ఏటేట గడించి పొట్టలుపెంచుకొన్న వ్యాపారి కుబేరులపక్షంగా ఎందుకు వ్రాస్తున్నారు అని మమ్మడుగవచ్చును. [illegible] స్పష్టంచేస్తున్నాము. వ్యాపారులు తప్పకుండా రైతులవలె పన్ను చెల్లించుకొనవలెను. అ. లా. పన్ను వేయనున్నారనేవరకు ఆం వ్యాపారి సంఘాలులేచి కూర్చున్నవి. నిద్ర దులుపుకొన్నవి. లాభాలవల్ల వ్యాపారి సంస్థలకుపొట్టలుబరువైనా నాలుగుదిక్కులా తటపటాయించుచూ పరిగెత్తుచున్నవి. ప్రభుత్వము వారిబిల్లును విమర్శించి తుంటలు తుంటలుచేసి చీల్చి చెండాడుచున్నవి. ఓహూ! ఎంతటి మహోజ్జృంభణము. ఈసంఘాలు ప్రజాసంస్థలకు పరీక్షాకాలము వచ్చి ఆపోజనపడిన నాడెక్కడనుండెను. రైతులు పన్నుల [illegible] జఋ అయినప్పుడు ఒక్కొక్కతాలూకానుండినూర్ల వేలుగా రైతులుకోర్టులకెక్కి లు [illegible] గొంగళ్లు [illegible] నడిచి నగరములోమాల్గుజారీకచేరులకు సాగిలబడి [illegible] మహిసభలో ప్రబలకలేను. ప్రాణభిక్షపెట్టండి. పన్నును తగ్గించడానికి మారుగా హెచ్చించినారు. మానాశ్ సర్కార్! [illegible] నప్పుడంతా ఈ వ్యాపార సంఘాలు ఏమూలలోగుర్రు పెట్టుచుండెను. వారిప్పుడు మేలుకొని అందరున్నూ మాకు సాయపడండిఅని కోరితేఎవరుపట్టించుకొంటారు. పైగావారి కోరిక అన్యాయమైనట్టిది.

ఇంతదూరము పెరిగిన కథను సంక్షేపించి ఒకమాటలో చెప్పవలెనంటే మేము ముఖ్యముగా ఆదాయంపన్ను కోరుతాము! అదికూడా రైతులపన్నులు శాశ్వతముగా తగ్గించిన వాటిని భాయపరచి ఆదాయంపన్ను ఏర్పాటు చేయవలెను. అధిక లాభాలపన్నును అట్లైవిధించితే విధించవచ్చును. మేము వద్దనము. రైతుంభారము తగ్గించకుండా ఏమిచేసినను బహుళసంఖ్యాకులగు ప్రజలకు ఏమియు తృప్తి కలిగించదు. ఈ అ. లా. ప లో ఒకగొప్ప లోపమున్నది. అదేమన జాగీర్దారులుఅధికారులున్నూ పన్నులభారమునుండి తప్పించుకొన్నారు. వ్యాపారులు మాత్రమే చిక్కినారు అందుచేతనే మేము ఈ తరహాలకన్న అ. లా. ప కంటే శాశ్వతపు ఆదాయముపన్నుకే ప్రాముఖ్యమునిచ్చినారము.

జమాబందీ మురాఫాలు

హైదరాబాదు(దక్కను), మహాదేవపురం. నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ అధ్యక్షులగు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ఈ క్రింది ప్రకటన గావించినారు-

జమాబందీమురాఫాలలో బీదరైతులకు ఉచిత న్యాయ సహాయముచేయుటకు సమయమున్నది. రఘా-కార్యకారిణీసభచే ఆయా జిల్లాసంఘములు ఈకార్యక్రమమును నెరవేర్చుటకు తీర్మానింపబడెను. [illegible] శక్తివంచనలేకుండా, ఈకార్యభాగముజిల్లాకమిటీలవారు జరుపబడునట్లు చేయుచున్నది. కాని, ఈయూడు సంవత్సరములు పొందిన అనుభవమువల్ల తెలిసినదేమనగా సాధారణముగా బీదరైతులు విద్యావంతులు కానందున, అంధ్రమహాసభతో ఈసందర్భమున లాభము పొందజాలరు- అభియోగములతో [illegible] గడుపుకొనేముద్దాయిలు ఈఅవకాశమును ఉపయోగపరచుకొనినారు. నీటిపన్నిట్టిపైన (గ.శ) వ అమద్దారునారు సమావేశమైన కార్యకారిణీసభలో ఆలోచింపి. ముద్దాయిల అవకాశమును దుర్వినియోగపరచుకొన్నంతమాత్రమున, బీదరైతులకై ఉద్దేశించిన సదుద్దేశ్యమునుతొలగించక, ఉచిత న్యాయసహాయ మందవలెననే నిర్ణయింపబడినది- ఈసందర్భమున జిల్లాకమిటీలవారు తమఉచితజ్ఞతతో విచారించుకొని, మన యీ సదవకాశము వల్ల కలుగు లాభమును రైతులకే పొందునట్లు చూడవలసియున్నది.

ఇపుడు స్పష్టపరచవలసిన ఇంకొక విషయము కూడయున్నది- వర్కింగుకమిటీపై తీర్మానమును, పురస్కరించుకొని, రైతాంగమునకు సంబంధించిన సర్వసాధారణ మురాఫాలేకాకుండా, వ్యక్తిగతమైనవియు చట్టవిరుద్ధముగావర్తించినపరిస్థితులలో మోపబడినకాలవిషయములలోఉచితన్యాయ సహాయముపొందుటకు ప్రయత్నించిన ఉచితపద్ధతి అనుసరించుకోదు- ఉదాహరణముగా, గాయకో, శక పాలంపోగు, ఖారిజఖాతా భూములలో సేద్యము చేసినపుడు మోపబడినతావాన్ల జేదఖలీకుసంబంధించిన మురాఫాలతోకాని, శక రాజీనామాలైన మంతేకీల్లకాని కేవలము వ్యక్తిపరమైనమురాఫాలతోకాని మాతీర్మానము వర్తింపదు. రైతులు చట్టబద్ధముగా సంచరించి, అక్రమముగా మోపబడినరకాల సందర్భములో ఆంధ్రమహాసభ జిల్లా కమిటీలు ఉచిత న్యాయ సహాయము చేయుచు- దేశీయులు ఈతారతమ్యమును తెలిసికొని, లాభము పొందవలెనని తెలియజేయుచున్నాము.

చక్కెర హైదరాబాదు రాష్ట్రానికి తక్కువపడుచున్నది. అందుచేత హోటల్లు, ఉత్సవాలకు మిఠాయిలకు, ఉరుసులకు, జాత్రలకు "శ్యుగర్" [illegible] చక్కెరసరఫరాలు ఇయ్యబడవు. కావున అవి కోరువారు శ్రమపడనక్కరలేదు అని ప్రభుత్వము వారు ప్రకటించుచున్నారు.

... ...

ని. రా. ఆంధ్రమహాసభ
హైదరాబాదు నగర సంఘము
(స్వ.వి-) హైదరాబాదు(దక్కను)

౭ మహాదేవరు [illegible]

ని.రా. ఆంధ్రమహాసభ అధ్యక్షులు ఈ సంవత్సరము జమాబందిమురాఫాలను బాగాతుకిల్లా [illegible] హైదరాబాదునగర సంఘమువారిని ఉచితముగాచేయునట్లు ఆజ్ఞాపించగా జిల్లాసంఘకార్యదర్శులగు [illegible] గారు [illegible] మురాఫాలు ఇబ్రాహింపట్నము . మరిపోచంపల్లిని సిద్ధపర్చి [illegible] దాఖలు చేయుచున్నారు. ఈసంవత్సరం బాగాతుయిలాకా మురాఫాలు హైదరాబాదు జిల్లాసంఘము వారు చేయుదురు.

అధిక లాభాల పన్ను

గౌ॥ ఆర్థిక మంత్రిగారి అభిప్రాయము

"కాలినకడుపులగొట్టి నగ్గులను కూర్చి కట్టుకొంటారు వ్యాపారులు.
"పీనుగులపై గోరీలపై పరిశ్రమాభివృద్ధిపతాక ఎగురజాలదు"

హైదరాబాదు సంస్థానంలో అధిక లాభాల పన్నును విధించుటనుగూర్చి గౌ॥ ఆర్థికమంత్రిగారగు గులాంమహమ్మదుగారు గజెటైసాయా రాజు [illegible] ఇట్లువ్యాసించిరి.

ధరలు పెరిగినందున బీదలకు కష్టమేర్పడింది. అట్లైతే వీరందరు ఇంతకాలందోచుకున్నారు అని అడుగుతారా? హిందూస్థానములో ఇతరప్రాంతాలలోఉన్న ఘోరం ఈరాష్ట్రములోలేదు. దీనికి వీరు ప్రభుత్వానికి ధన్యవాదా లిస్తారనుకొంటాను. రాష్ట్రములో ౧౦౦౦లక ౪౦౦ మంది మాత్రమే మహాధనికులున్నారు. వారు అతులితలాభాలు సంపాదించినారు. [illegible] సౌకర్యం ఎక్కువనా లేక [illegible] ప్రజలసౌకర్యమెక్కువనా? అందుకేకదా అధికలాభాలపన్నును విధింపదలచినారు. ఇండియాలో ఏరాష్ట్రముకూడచేయునట్టి పనియుం హైదరాబాదులోని పరిశ్రమలకు ప్రభుత్వమువారు చేసినారు.

అయితే ఈపన్నునుండి మాత్రము బీదలకు సాయముగునా అనిఅంటారా? ఇదొక్కటే కాదు. ప్రభుత్వమువారు [illegible] విధానాలను అవలంభించనున్నారు. అగ్గువబట్టను సప్లయిచేయుదురు. బట్ట అధరను నిరోధింపగలరు. అ. లా. పన్నును విధించితే ఎక్కువలాభాలను వర్తకులఆశించరు. ధరలుకూడా తగ్గిపోవును. తగ్గవనిఅంటారా? అట్లైతే ఇప్పుడు వేయునున్నపన్నును ఇంకా ఎక్కువగా విధించితే తిక్కకుదురుతుంది!

వర్తకుల తెలివితేటలు ఎక్కువకాలేదు. వారిలో ఎక్కువ [illegible] కాలేదు. కాని సరకులసప్లయి దేశంలోతక్కువైనందున వస్తువు లిచ్చే సందర్భాన ధరలు పెంచి [illegible] కోటీశ్వరులైనారు. [illegible] మాలానా ఎక్కువలాభాలు పొందినవారు వర్తకులొక్కరే. ఇంకా ఎవరైనా వున్నారంటారా? [illegible] చూపించండి. వారికీకూడా ఈ అ. లా. పన్నును తగులింపగా [illegible] రులు తేరాబరి [illegible] లాభాలువచ్చినని. వారికంటలో ఏయింకము పరకు లాభించినది! మీకే చెప్పాలి

పోయినసంవత్సరం అదాయంపన్ను వేసే వర్తకసంఘమువారు పెట్టినందుకు కారాలుచేసిరి- ఇప్పుడు [illegible] ఏమయ్యా ఆదాయంపన్ను [illegible] ఉద్దేశముతో [illegible] వారుఈపన్నును ప్రతిఘటించుట ధర్మ [illegible] పరిశ్రమాభివృద్ధి నిర్మాణము చేరా? పీనుగులపైన గోరీలపైన మీరుపరి [illegible] వీరు [illegible]

అ. లా. పన్నువిధించితే పరిశ్రమ [illegible] వచ్చునయ్యాయని కొంద [illegible] మూలో [illegible] రూపాయిలలో [illegible] యున్నారు. ఇదికాక [illegible] నారు. సౌకర్యాలుకలించినారు. [illegible] [illegible] ప్రభుత్వ [illegible] ప్రాణలాభమే [illegible] [illegible]

బ్రిటిషిండియాలో అదాయంపన్ను [illegible] [illegible] బ్రిటిషిండియాలో [illegible] బ్రిటిషిండియాలో [illegible] లాభాలపైపన్నులు [illegible] బ్రిటిషిండియాలో [illegible] [illegible] ఇదిఅధికమని ఎవరైనా అంటురా?

హైదరాబాదు రేడియో
తెలుగు కార్యక్రమము

మంగళవారం [illegible] ౫౫ గంటల నుండి ౫-౩౦ గంటలవరకు పై కార్యక్రమములో వరుసగా యుద్ధవార్తలు, [illegible] యుగాంతరములలో స్త్రీ- ఉపన్యాసం, శ్రీమతి [illegible] జరుగును.

సరిహద్దు గాంధిగారికి
పదోవ్యాధి

లాహోరు, [illegible]

రాజకీయఖైదీలకు ఇప్పటికంటె ఎక్కువ మంచి వైద్యసహాయము [illegible] అను బంధువులకు అవకాశములు ఏర్పాటు చేయవలెనని [illegible] ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు [illegible] రైలు [illegible] [illegible] పరిగణించకపోయిరి [illegible] ఖాన్ సాహెబ్ [illegible] ప్రధానమంత్రియగు [illegible] ఖాన్ గారికి వ్రాసినట్లు చెప్పబడుచున్నది.

పారిపోయిన ఖైదీలను
పట్టుకొనుటకు బహుమతులు

[illegible]

[illegible] పోయినకొద్దిరోజులనుండి పారిపోయి దక్కకుండా తప్పించుకొనిరుయుచున్న [illegible] [illegible] రూ౧౦౦౦ లు బహుమతియివ్వబడునని ప్రకటించబడినది.

(రాయ-[illegible])

చియాంగ్ కైషేక్ గారి
ఎట్లో తప్పించుకొను

[illegible]

చియాంగ్ కైషేక్ గారినతి ఆమెరికానుండి విమానములో చైనాకుతిరిగి వచ్చునపుడు [illegible] బర్మాలో ఒకవిమానమును చూచి [illegible] కాని ఆ విమానము [illegible] [illegible] [illegible]

బాలురను కాల్చిన
సిపాయిలకు మరణదండ

[illegible]

జాగీరుయుక్త [illegible] నగరముకు [illegible] [illegible] సింగు, సురాజసింగు, [illegible] సిపాయిలను ఆరోపించిన నేరమును [illegible] [illegible]

[illegible] [illegible]

నిందితులు [illegible] సిద్ధంచేయుమన్నా [illegible] తులవకీలు వాదించెను.

రా. ఆంధ్రమహాసభ

మెదకు జిల్లా సంఘ కార్యకారిణీ సభ

ఆంధ్రమహాసభకు మెదకుమండలము కార్యకారి ... ఆమర్దాద్ ౧౩౫౨ఫ, తేదీలలో ... మెటయందు శ్రీ కంది శ్రీనివాసరావుగారి అధ్యక్షతలో జరిగి క్రింది తీర్మానములు ఏకగ్రీవము అంగీకరింపబడెను.

గ్యాసునూనె, శక్కరయొక్క ప్రస్తుతపు పంపకపు యేర్పాటులవలన కొన్ని తాలూకాలలో తాలూకేంద్రవాసులకు కొంతమంది మాత్రమే లభించి తాలూకాయందలి గ్రామవాసులకు లభించుట స్వల్పముగాను జాగీరుగ్రామవాసులకు అసలేదొరకకుండుట మున్నగు చాలా అన్యాయములు జరుగుచున్నందున ప్రజలలో చాలా అసంతృప్తి వ్యాపించుచున్నది. కనుక వెంటనే ప్రభుత్వమువారు తాలూకాకు మంజూరుకాబడిన మొత్తమును తాలూకాయందలి జాగీరు, జాగీరేతర గ్రామవాసులందరికి న్యాయముగ పంచు యేర్పాటులు గావింపవలయుననియు, పైవస్తువులు కోపకాలు లేనిది ఎవ్వరికిని లభించకుండే యేర్పాటుగావించె కోపరేటివ్ దుకాణములలో పంపకము జరుగునట్లు ప్రభుత్వోద్యోగులు ప్రజాప్రతినిధులతో గూడిన కమిటీ ద్వారా వేయవలయుననియు ఈసభవారు కోరుచున్నారు.

జిల్లాయందలి ఖసబా గ్రామములలో కెలుతురు ఏర్పాటులు జరిగి ప్రజలనుండి కెలుతురు పన్ను వసూలు చేయబడుచున్నది. కాని యుద్ధమేర్పడిన తర్వాత గ్యాసునూనె సప్లయి లేక కొంతకొంత కాలమునుండి కొన్ని చోట్ల దీపములు పెట్టుటమానివేయబడినప్పటికిని పన్ను మాత్రము నిర్బంధముగ వసూలు కాబడుచున్నవి. ఇట్లు జరుగుట అక్రమము కావున దీపములు పెట్టు యేర్పాటులు సక్రమముగా జరుగువరకు పైపన్నులు మాఫి చేయవలయునని ఈసభ వారు అధికారులను కోరుచున్నారు.

మృగశిర కార్తిలో నీళ్లు వచ్చినప్పటికిని చాలిన వర్షములు లేకపోవుటచే ఈ జిల్లాలో ౧౩౫౨ ఫసలీ మాబంది ప్రత్యేకముగా మెదకు డివిజన్ జమాబందీలో చాలా పెద్దమొత్తం ఖాముంజూర్ అగుటచేత రైతులలో చాలా అలజడి, అసంతృప్తి కలిగినది. అసలు మృగశిర కార్తిలో అలుకలు చాలనట్టు కాయశమనియు, తుదికార్తి పునర్వసు వీర్పాటు గావించవలయుననియు ఇదివరకే ఈమహాసభద్వారా విన్నవించుకొనబడి యున్నది. ఇట్టి పరిస్థితులలో ఈ విషయమున మరాఫా చేసిన వారికి జాగ్రత్తచేయునటువంటి రైతులకు కూడ మండలాధిపతి స్వయముగా విచారణ సలిపి వైపాదించబడిన మొత్తములను మాపిచేసి రైతుల కృతజ్ఞతకు పాత్రులు కావలయునని యీసభవారు కోరుచున్నారు. ఇంతవరకు మరాఫాలు చేసినవారికి ఉదార హృదయముతో ఇట్టివా కొనసాగించుటకు ఈసభవారు మండలాధిపతిగారికి కృతజ్ఞతలు తెలుపుచున్నారు.

మెదకుమండలములోని పాపన్నపేట సంస్థానములో అక్రమపన్నులు వసూలు చేయబడుచున్నవని స్థాయిసంఘముద్వారా ప్రభుత్వదృష్టికి తేవడి తక్షణమే వెంటనే వీటిని తొలగించినందులకు కోర్టునాజుంగారికి ఈసభవారు కృతజ్ఞతలు తెలుపుచున్నారు.

జీవితావసరమైన ఆహారాదివస్తువుల ధరలు మరి పెరుగుటవలన బీదలు అష్టకష్టముల పాలగుచున్నారు. హైదరాబాదు మున్నగు పట్టణములందు చౌకదుకాణములేర్పరచి పల్లెలయందలి బీదలకు యిట్టి యేర్పాట్లు ఇంతవరకు గావించనందులకు ఈసభవారు తమ తీవ్రమైన అసమ్మతిని తెలుపుచు క్రమముగా గ్రామాలయందు జరుగు స్థలములందైనను చౌకదుకాణములు పెట్టించవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

మెదకు జిల్లా ఆంధ్ర మహాసభ రెండవ అధివేశనము

మెదకుజిల్లా ఆంధ్రమహాసభ రెండవ అధివేశనము సదాశివపేటయందు ౨౩-౨౪ మహాదేవర్ ౧౩౫౨ ఫసలీకి సరియగు శ్రావణ ఆషాఢ ౧౩౫౦-౧౫ శుక్రవార శనివారములయందు సుప్రసిద్ధ కార్యకర్తలగు శ్రీ కంది శ్రీనివాసరావు దేశముఖ్ వకీలు హైకోర్టుగారి అధ్యక్షతలో జరుగును. ప్రభుత్వమువారి అనుమతి దొరకినది.

యుద్ధకారణముచే భోజనసామగ్రి బట్టలు మున్నగు జీవితావసరముల ధరలు మితిమీరి పెరిగి పోవుటచేతను, శక్కరమున్నగు కొన్ని వస్తువులు దొరకుట అతిదుర్లభమగుటచేతను జనులు అష్టకష్టముల పాలగుచున్నారు. వీరి కష్టములు తొలగింపే విషయమై సభలో ఆలోచింపబడును. ఇదిగాక పన్నులతగ్గింపు మున్నగు రైతుసమస్యలు, సాహిత్యసమస్యలు, మాతృభాషా సమస్యలు, కూలి వాండ్ల సమస్యలు మున్నగు వాటిపై చర్చజరిగి తీర్మానములు కానున్నది. కనుక

ఆంధ్రకవి అస్తమయము (వనపర్తి సంస్థానము)

శ్రీశతావధాని నెమలూరి వెంకటశాస్త్రిగారు అరువదిరెండవ వయస్సున వనపర్తిలో తమ స్వగృహమున కీర్తిశేషులైరి. ఈయన కవివర్యుడు గోదావరీమండలమున జన్మించి యాంధ్రదేశమున ప్రసిద్ధిగాంచిన మహాకవి. శ్రీ తిరుపతి వేంకటశాస్త్రి శతావధానిగారి కడనే విద్య నభ్యసించిరి. శ్రీశాస్త్రిలవారు తమ యిరువదిరెండవ వయస్సున శ్రీసిరాపురసంస్థానమున జయప్రదముగా శతావధానము జరిపినది వేరుగా వీరి ప్రతిభావిశేషమును వర్ణింపనక్కరలేదు. ఆతరువాత వీరు గద్వాల వనపర్తి సంస్థానములలో శతావధానాష్టావధానములు సలిపి రాజాదరము బడసిరి. వీరు వనపర్తి సంస్థాన చరిత్రను పద్యములలో వ్రాసిరి. అందువీరికి తరీ భూములు ఇనాము, నెలకుగంటు జీతము కీ. శే. వనపర్తి మహారాజా గారు ప్రసాదించియుండిరి.

పెద్దపులి భయము

భువనపురం, తాలైగం

ఓరుగల్లుజిల్లాలోవుండె మదికొండ అను గ్రామముచుట్టు ఒక పెద్దపులివచ్చి కొంతమందిమనుష్యులను కొన్నిజంతువులను చంపుచున్నది, కావున దీనిని సర్కారువారు తగినశ్రద్ధచేసి అతిత్వరగా పులిని చంపి ప్రజలను కాపాడగలరని కోరుచున్నాను.

తొటిపల్లి, చంద్రయ్య.

జిల్లావాసులందరువచ్చి లాభముపొందగలరని మనవి. భోజనపువసర్పాట్లు ఉచితముగా చేయబడును. వెంకటేశ్వరగుప్త, హైకోర్టు వకీలు, ఆహ్వానసంఘాధ్యక్షుడు, సదాశివపేట.

నిజాం రాష్ట్రాంధ్ర మహాసభ

కరీంనగరం జిల్లా కార్యకారిణీ సంఘసమావేశము

పైన చెప్పిన ఆంధ్రాభ్యుదయ జిల్లా కార్యకారిణీ సంఘమువారి ౨ వ సమావేశము ౧౩౫౨ ఫ. సాటి సమావేశములో ఆమోదించబడిన కొన్ని తీర్మానములను గతసంచికలో ప్రకటించియుంటిమి. తక్కిన తీర్మానములిప్పుడు ఈక్రిందవిధముగ తెలుపబడుచున్నవి:—

సేద్యమునకు ఆవశ్యకమైన వ్యవసాయపు పనిముట్లకవసరమగు ఇనుము విపరీతముగా ధరలు పెరిగిపోయినవి. అప్పటికిని ఇనుము లభించుటలేదు. అందుచే వ్యవసాయపు పనులయందు చాలయాటంకములు కల్గుచున్నవి. కావున ప్రభుత్వమువారు కనీసము ప్రతిజిల్లా తాలూకాగాని మాకేంద్రముల యందు వ్యవసాయపు పనిముట్ల కవసరమగు ఇనుము మొదలగునవి అమ్ముదుకాణములను తామే స్థాపించవలయుననియు; బీదరైతులకు తక్కువధరకు యినుము సప్లై చేయుటకై పూనుకొనవలయుననియు ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

గత రెండు సంవత్సరములలో ధాన్యపు ధరలు విపరీతముగా పెరిగిపోయినను, బీదసేద్యగాండ్రకు మాత్రము అందువలన తగినంత లాభము దొరకలేదు. ధరలు పెరిగినందు వలన మధ్యవర్తులగు వ్యాపారస్థులకు మాత్రం లాభమైనది. ధాన్యమునకు మంచి ధరవచ్చు నంతవరకు నిలువచేసుకొన శక్తి సామాన్యరైతులలో లేదు. ధాన్యమును తాకట్టు పెట్టుకొని రైతులకు అప్పులిచ్చువ్యక్తులుగాని, సంస్థలుగాని గ్రామములలో లేనేలేవని చెప్పవచ్చును. కావున ఈ విషయము యుద్ధకారణముల వలన జీవనపు సమస్యగానెంచి కనీసము ప్రతిజిల్లా తాలూకా, మరియు ధాన్యపుఅంగళ్ల వారము జరుగు ప్రతిప్రదేశమున గూడ ధాన్యమును తాకట్టునుంచుకొని అప్పునొసంగు సౌకర్యములు వెంటనే ప్రభుత్వమువారు కల్గచేయవలయునని ఈ సభవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

ప్రస్తుతము గ్రామాలలో సామాన్య రైతులకు తిండిపదార్థములు లభించుటలేదు, ప్రభుత్వంవారి చౌకదుకాణములు పట్టణవాసులకును ప్రభుత్వ ఉద్యోగులకు మరియు ధనిక వర్గములకును మాత్రమే ఉపయుక్తములగుచున్నవి. ప్రభుత్వమువారు గ్రామములలో ప్రజలకుగాని బీదరైతులకుగానిట్టి చౌకదుకాణములను స్థాపించలేదు. అందుచే బీదరైతులు మరియు ఇతరప్రజలు సేద్గాండ్రకు కూడ పైచెప్పిన పద్ధతిప్రకారము బండారములను వితరణ ధాన్యములను తెచ్చుకొనుచున్నారు రుణబాధల చట్టము ఈ విషయములో సంపూర్ణముగా నిష్ప్రయోజనమైనది. పైచట్టపు నిబంధనలను అతిక్రమించినందుకు తాలూకదారులే లాటి చర్యను గైకొనుటలేదు. కావున ప్రభుత్వము వారు ఇట్టివిపరీతపు వడ్డీవ్యాపారాన్ని ఆపివేయుటకు కఠినచర్య గైకొనుటయేకాక మొత్తముపై ఐదువేలజనసంఖ్యగల గ్రామాలను కలిపి అచ్చటొకచౌకధరదుకాణమును స్థాపించుఏర్పాటు చేయవలెను. అచ్చట ఆహారపదార్థములు గ్రామప్రజలకొనగలశక్తికి అందుబాటులో నుండు ధరలకు మాత్రము అమ్మించవలయును. ఇట్టిదుకాణములకు వచ్చునష్టము కూడ అధికలాభాలపై పన్నువల్లవచ్చు ఆదాయము నుండి భరించవలయును.

ఆంధ్రమహాసభ కార్యకారిణీసభచే అధికలాభాలపన్ను విషయమై అంగీకరించబడిన తీర్మానమును ఈ సభవారు బలపరచుచు, పైపన్నుచే వచ్చు ఆదాయమును తక్కువ జీతములుగల ప్రభుత్వఉద్యోగుల యొక్కయు, పట్టణముల లోని బీదప్రజలకును సహాయమొనర్చుటకేగాక గ్రామముల లోని కూలీలకును బీదలకును కూలీవృత్తియు మరియు వ్యవసాయంపైనగూడ ఆధారపడియున్న కూలీ రైతుజనసామాన్యమునకుగూడ సహాయమగునట్లుగా వెచ్చింపవలయుననియు ఇతర కార్యములకు ఆపన్నును పూర్తిగా వ్యయపరచకూడదనియు ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ఆహారసమస్యనుగురించి ఆంధ్రమహాసభ కార్యకారిణీసభవారిచే అంగీకరింపబడిన ప్రణాళికను ఈ సభవారు బలపరుస్తు ఆ కార్యప్రణాళికననుసరించి అమలు జరుపుటకు దేశీయులను ప్రార్థించుచు కార్యకర్తలైన వారు దేశములో తమప్రచారము చేయవలయునని ఈ సభవారు కోరుచున్నారు.

ఆంధ్రమహాసభ కార్యకారిణీసభవారిచే ఆహారపదార్థముల స్వతంత్ర వ్యాపార [illegible] బలపరుస్తున్నారు. ప్రభుత్వమువారు పేరుకొనిన [illegible] చేసిన ఉత్తర్వుల విషయమై [illegible] తెలంగాణా రైతులకు [illegible] వ్యవసాయము [illegible] వేరుశనగపైనే ముఖ్యమైనది [illegible] మొదలగు తైలధాన్యములు వేరుశనగ మొదలైనవిగా తెలంగాణాప్రాంతములో సేద్యము చేయబడుచున్నది. [illegible]



ఇంగ్లీషు పాఠ్యపుస్తకా లెక్కడ?

ఉస్మానియా తరగతులలో ౧,౨,౩ ఫారాల ఇంగ్లీషురీడర్లు ఇంకా అచ్చులోనే యున్నవట. ఇప్పటికి బళ్ళుతెరచి ౪౦ దినాలైనవి. ఏబడిలో కూడా ఇంగ్లీషుపాఠాలు చెప్పుటలేదు. తెనుగు పుస్తకాలు మెక్మిలన్ కారీడర్లుతప్పతక్కినవి హైద్రాబాదులో దొరకుటలేదు. సికింద్రాబాదులో కొన్ని దొరకుచున్నవి. ఇవి పుస్తకాలగతి—ఇక చదువుటకేర్పాటుచేసిన తెనుగువాచకాలు బ్రిటిషిండియాకు సరిపోవునేమో ఉస్మానియా ఉర్దూలోమునిగి తెలుగుతెగులైపోయిన యీరాష్ట్రానికి ఆతెనుగు రీడర్లు పనికిరావు. అందలిభాష తరగతులకుమించినదైయున్నది. చాలామందిపంతుళ్ళను విచారించగా తమతరగతులలో పిల్లలు వాటిని సరిగా అర్థంచేసుకోలేరనియు బోధచేసినా జ్ఞాపకముంచుకోలేదనియు అంటారు. తెనుగులో భూగోళము, చరిత్ర తర్జుమా జేయించినారు, అవి కొత్తపద్ధతివట. అవి మరీఅన్యాయంగా ఉన్నవి. వాటిలోని బాధకాలు కొన్ని మరొకమారు తెలుపుతుంటాము.

———

ద వేరుశనగకు ధరపూర్తిగా పడిపోయి రైతులు పడరానియిబ్బందులు పడుచున్నను ప్రభుత్వము వారు ఏలాటిరక్షణ నొసంగక ఇప్పడు వేరుశెనగ ఏగుమతిపై నిషేధాజ్ఞలను ప్రయోగించుట తెలంగానా రైతులకు మిగులఅంగోళనకర విషయమనిఅభిప్రాయపడుచు,అట్టియుత్తరువులు తొలగించ వలెను. లేదాబొంబాయిమద్రాసు మొదలగు సన్నిహిత ప్రాంతములందుఅమ్మబడుధరలకు ప్రభుత్వమువారు కొనవలయునని ఈసభవారు కోరుచున్నారు.

నిర్మాణకార్యక్రమమును కొనసాగించుటకుగాను వీలైనచోట్ల పట్టికమీటీలు గ్రామకమిటీలు స్థాపించవలయునని ఈ సభవారు కార్యకర్తలను కోరుచున్నారు.

శ్రీయుత ప్రభాకర్ రావుగారు పదియవ ఆంధ్రమహాసభ సందర్భమున పదకొండవ ఆంధ్రమహాసభను కరీంనగరంజిల్లా యందు సమావేశ మొనర్చుటకు చేసినఆహ్వానమును ఈ సభవారు బలపరుస్తు తాత్కాలిక ఆహ్వానసంఘము నేర్పరుచుటకు ఉద్యమాభిమానులందరిని ఆహ్వానించితగు ప్రయత్నములు గావించవలయునని జిల్లాసంఘకార్యదర్శిగారిని కోరడమైనది. ఈ విషయము కార్యకర్త లందరుకూడ ముఖ్యముగా యిప్పటినుండి దీక్షవహించ వలయునని ప్రార్థించబడినది.

———

మ. ష. వ. నిజాం స్టేటురైల్వే

నోటీసు.

అందరకు తెలియజేయడము ఏమనగా, ఈరైల్వేలోని సికిందరాబాదు-ద్రోణాచలము సెక్షన్ పైనున్న ఫలక్ నుమాస్టేషన్, పెద్దలైను స్టేషనులకు మరియు వాటినుండి సరకుల ఎగుమతి దిగుమతి కొరకు 13 జూలై 43 నుండి లోకల్ బుక్కింగు ఆపివేయబడినది, మరియు 1 ఆగస్టు 43 నుండి ఇతర రైల్వేలలో త్రూబుక్కింగు ఆపివేయబడును. —చీఫ్ కమరియల్ మేనేజరు.

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

బస్సు సర్విసు

దివాన్ దేవిడినుండి సరూనగర్కు మరియు అఫ్జల్‌గంజ్‌నుండి గోప్పల్‌కు మరియు వెనుకకు నడచు బస్సుసర్విసు 15 జులై 1943 నుండి ఆపివేయబడును.

సికిందరాబాదు
13 జులై 1943 } చీఫ్‌కమర్షియల్ మేనేజరు

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

నిజామాబాదు బోధన్ సెక్షన్‌పై కాలములమార్పు

20 జులై 43 మంగళవారమునుండి, నం. 49, 50, 51 మరియు 52 మిక్సుడు రైళ్లు ఈక్రింది మార్చబడిన కాలముల ప్రకారము నడచును:—

		50 మిక్సుడు	52 మిక్సుడు
నిజామాబాదు	పో	6-20	15-30
బోధన్	రా	8-05	17-05
		49 మిక్సుడు	51 మిక్సుడు
బోధన్	పో	8-50	17-50
నిజామాబాదు	రా	10-32	19.30

గూర్తి: రాకపోకల కాలములకొరకు స్టేషనులలో షీటు టైముటేబిళ్ళను చూడుడు,

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

బస్ సర్విస్.

గుల్జారు హౌజ్‌నుండి లాల్‌దర్వాజా గుంజాపహాడి షరీఫునకు నడచు మరియు వెనుకకునడచు బస్సుసర్విసు 15జులై43నుండి మరల తెలుపు వరకు ఆపివేయబడును.

సికిందరాబాదు 15 జులై 1943 చీఫ్‌కమర్షియల్ మేనేజరు

కొన్ని విదేశావిశేషాలు

జర్మను యూబోటులతో జరుగు యుద్ధముల ఫలితములనుగురించి పలువురు పలుకీతుల చెప్పినట్టి సంగతులు ప్రతిఘటించబడుచుండుటచే బ్రిటిషు పక్షముదారికి గ్రోతలకు ముఖ్యమైన సమాచారములు తెలియుచున్నవట. అందువల్ల చర్చిలుగారు రూజ్వెల్టుగారితోకలిసి ఇకమీద తమఉభయప్రభుత్వములునుకలిసి ఆమోదించినదానినిమాత్రమే ప్రభుత్వాభిప్రాయముగ ప్రకటించుటకును, ప్రభుత్వములలోనిఅధికారులు వేర్వేరుగా ఎట్టిప్రకటనలుగాని చేయకుండునట్లువారలనాజ్ఞాపించుటకును నిర్ణయించిరి. ఈనిర్ణయప్రకారము గతజూను నెలలోని స్థితితెలుపబడినది. జూనునెలలో శత్రుజలాంతర్గాములవల్ల బ్రిటిషుపక్షమువారి నౌకలకు కలిగిన నష్టములు అమెరికా సంయుక్తరాజ్యము ఈయుద్ధములో దిగినప్పటినుండి ఇంతవరకుపూర్వపునెలలలోకలిగిన నష్టములకంటె చాలతక్కువయట. బ్రిటను, జర్మనీపై యుద్ధమును ప్రకటించినదాది ఇంతవరకు ఇతరమాసములలో కలిగిన నష్టముకంటెచాలతక్కువ బ్రిటిషువారి సంయుక్తజాతులవిమానాలకును జలాంతర్గాములను వేటాడు నౌకలకును గురియైనశత్రునౌకల సఖ్యకూడ పూర్వమాసాలలోని అంతఎక్కువతేకుండెను, కాని శత్రుజలాంతర్గాములను ముంచివేయుట ఎక్కువగానేఉండెను. అట్లాంటికసముద్రప్రవాటలో శత్రుప్రబాధలేదనియే చెప్పవచ్చునట. గతమే నెలలో యూబోట్లు ముంచివేయబడినవి.

... ...

అమెరికా సంయుక్తరాజ్య ప్రభుత్వమువారు యుద్ధానంతరముఅందరికిని ఉద్యోగములు దొరకునట్లుచేయుటనుగురించి ముందేఏర్పాటు చెట్లుండవలెనో ఆలోచించుచున్నారట.

... ...

ఈయుద్ధముకు సంబంధించినజీవములను గురించి విచారణచేయుటకు ఐక్యరాజ్యజాతుల పక్షమున ఒకవిచారణసమితి ఏర్పాటుచేయబడినది.

ఆంధ్రరాష్ట్రసంపాదకుల మహాసభ

రెండవ ఆంధ్రరాష్ట్రసంపాదకుల మహాసభ ఆగస్టు మొదటివారములో జరుగునని మొదట ప్రకటింపబడియుండెను. "స్వతంత్ర"యను పత్రికయొక్కసంపాదకుడగు ఖాసా సుబ్బారావుగారి అధ్యక్షతన ఆగస్టుమొదటివారములో గుంటూరులో జరుగగలదు. పాట్నానుండి వెలువడు "ఇండియన్ నేషన్" అనుపత్రికయొక్క సంపాదకుడగు సి.వి. హెచ్. రావుగారు సభ ప్రారంభోత్సవము జరుపగలరు.

చందా వివరాలు
సంవత్సరము చందా 5 హాలి రూపాయలు
ఆరునెలలకు ,, 3-0-0
బ్రిటిషిండియాలో సంవత్సరచందా కల్దారు
విడి ప్రతి 0-1-
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No21 | Published on every Monday and Thursday Hyderabad Dn | 19-7-1943

వివిధ భాషల అంతరములు

మొదటిది:- నుఖుంవ నిజాం ప్రెసున్ గారు గాజువైనాటి సుదేవక్కన్ పత్రికలో తమకు అభిమానపాత్రమైన భాషలను గూర్చి యీ విధముగా వెలవిచ్చి యున్నారు.

అరబీభాష. ఏలయనగా, ఈభాషలో 'పవిత్రమగు ఖురాను' అవతరించినది.

రెండవది:- పారసీభాష. ఏలయన ఇది అజంచేశీయులభాష.

మూడవది:- ఉర్దూభాష. ఏలయన ఇది మాతృభాష (అనగా ఇస్లాము మతస్థులకు అరదు విద్యావంతులైనపట్టమున)

నాల్గవది – ఇంగ్లీషుభాష. ఏలయన ఇది దైవదత్త గ్రంథము కలవారిభాష. మెత్తము మీద, ఈనాలుభాషలలో, ఎవడు (తన మట్టుకు) స్థిరత్వను సంపాదించి యున్నాడో, వానికిజీవితావసరములకొరకు సర్వ విషయము (ఇది) చాలును. మాతృఈభాషా చతుష్టయములయందు మన ప్రీతికలదు. ఏల యనగా, ప్రతివస్తువును సూక్ష్మదృష్టితో పరిశీలించవలెయు దానినిఅర్థించవలెన నట్టి ప్రయత్నము చేయునట్టియు ప్రతివానికీ దీనిలో యదార్థమైనస్థానము మాధుర్యము ముకరించియుండును.

అరబ్బుకత్తిని రక్షిపించుట

మాళ్ళా ప్రసాత్సం

మీరుడుగా సత్యనారాయణ ఒక హైదర్ సన్నకంఠ రుచు ఒక అరబ్బుజుని కూతో పాదికే వానికి అవకనిమిచలెను. వారి పేరు అబ్దుల్లా నిక్ వాస్తవాచకరంలో వాడు ... దనము తీసుకొని ... సాయుయిరై యు. ఆయాస్థిర ప ట్టుకొని టీకొట్టును ... సత్యనారాయణ యున్నారు. సానస్థాపన ... తీసుకొన్నానని అరబ్బు చెలరేగి బెదిరించకపారకపేసి కండిప్ర రును కోటుబట్టెగాని జంబియాతో పొడవబోయెను. ఖురాను అను ఇంకొకండు ప్రక్కనసే ఉండినాడు. అతడు అరబ్బును పట్టుకొని పోలీసువశముచేసినారు. పోలీసువారికి తెలుపగా అరబ్బును జమానతుపైవదలినారు. (దక్కన్ క్రానికల్)

చూడామణి

ఇదిఒక సాంఘికచిత్రము. ఈచిత్రము జానకీ పిక్చర్సువారిది. దీనిదర్శకుడు రాజాశాండో గారు చాల అశ్రద్ధయుగా ఈచిత్రమును ప్రజలకంటుచుటయందు శ్రమతీసికొన్నారని చెప్పవచ్చును. ఈచిత్రములో పుష్పవల్లి మరి సి. యస్. ఆర్. గారలు ముఖ్యపాత్రధారలు మరియు కథానాయికా నాయకులు పట్టణములలోనుండు యువకులు ... వికలు విరివిగా అమాయిక స్త్రీలను వలలోవేసి కొని కష్టపెట్టెదరో మరియు అట్టిఅమాయక స్త్రీలను సంఘము ... చాలావిపులముగా చూపనైనది. ... సంఘమునకు ... ఈచిత్రము ప్రజల ... చెప్పవచ్చును. ఈచిత్రములో ... మరియు ... యున్నది. ... శ్రీమతి పుష్పవల్లి మరియు ... గానములు వినుటకు చాలా శ్రావ్యముగా నుండును.

సబ్బుల పరిశ్రమ

విదేశములలో సబ్బులను తయారు చేయుటలో ఎట్టి అసహ్యమైన కొవ్వుపదార్థములైనను ఉపయోగింపబడి వాటి దుర్వాసనను పోగొట్టుటకు సుగంధద్రవ్యముల నుపయోగించుచు, చక్కని ఆకారములో అందముగా చేయుచుండిరి. కాని మనదేశమునందు వనస్పతి తైలములతో సబ్బులు తయారుచేయుట మొదలైనప్పటినుండి విదేశీ సబ్బుల ప్రాముఖ్యత పడిపోయినది. దేశీ సబ్బు పరిశ్రమలలో "గోద్రెజ్" వారు మంచి పేరొందినవారెను. భారతీయ సబ్బుపరిశ్రమకు వీరు చేసిన సేవ మిక్కిలి ప్రశంసనీయము. వారిచే తయారు చేయబడిన నెం. 1 మరియు 2 చావలా ప్రఖ్యాతి గాంచినవి. కాని వీటితో సరితూగగలిగినదే వీరి శాండల్ సబ్బు ఉన్నది. యిది ప్రఖ్యాతమైన మైసూరు చందనతైలముతో తయారుచేయబడుటచే మిక్కిలి శక్తివంతమై, చర్మమునకు భావనరచి కాంతినిగల్గించును. క్రొవ్వుపదార్థములేనియు చేరక పవిత్రమైన చందనతైలముతో తయారుకాబడినందున, నిస్సందేహముగా పవిత్రసమయములన్నిటియందును దీనితో స్నానము చేయవచ్చును. ఇతర సబ్బుల ధరకంటె దీనిధరయు అధికము లేదు. దీనిని ప్రోత్సహించుట భారతీయుల విధి.

పొట్లములు కట్టుటకు ప్రాతకాగితములనే వాడుదు

లేనిచో అరెస్టు

ఇండియా ప్రభుత్వమువారు ... కాగితపుకంట్రోలు ఆర్డరులో సవరణచేసి చిల్లర వర్తకులు ఆహారపదార్థములుతప్ప తక్కిన సరకులను పొట్లములుకట్టుటకు ప్రాత వార్తాపత్రికలు తప్ప మరే కాగితమునుగాని అట్టలనుగాని వాడ కూడదని ... ఏప్రిలులో ఆజ్ఞాపించియుండిరి. ప్రాత ... పత్రికలు కాని ప్రాత యితరములైన కాగితములను పొట్లములుకట్టుటకు వాడవచ్చునన్న సందర్భములలో కూడ ... అవసరమైనదే గాని వాటిని ... వాడవలెననియు, అప్పటికిని వాటిని సాధ్యమైనంతతక్కువగానే వాడవలెననియుకూడ ఆజ్ఞాపించబడినది. ఇప్పుడు ఇండియా ప్రభుత్వమువారు జూలై ... తేదినాటి ఒక ప్రకటనలో ఈ ఆజ్ఞలను ఉల్లంఘించువారు భారతదేశరక్షణ నిబంధనల ప్రకారము తప్పుజేసినవారనియు, అట్టివారికి దండన నిచ్చుటకు వ్యవహారము జరుపబడుననియు హెచ్చరించినారు.

డాక్టర్ లోహియా గారికై పోలీసులు వెదకుట

కాన్పూరు, జూలై ...
డాక్టర్ రామమనోహర్ లోహియాగారిని అరెస్టుచేయుటకు ఉపయోగించు సమాచారమును తెలుపువారికిగాని, వారిని అరెస్టుచేయగలిగిన వారికిగాని రూ. ... బహుమానములు యివ్వబడునని ప్రభుత్వము వారు ప్రకటించినారు. (ఫ్రీప్రెస్ జర్నల్)

భారతీయ రసాయన శాస్త్రజ్ఞుని పాండిత్యమునకు గౌరవము

శాంతిస్వరూపభట్నగర్ అనువారు యం. యస్సి. డిగ్రీపొందినతర్వాత లండనువిశ్వవిద్యాలయపు కాలేజిలో ప్రొఫెసర్ యం.జి. డోనాన్ గారి పరిశోధనక ర్మాగారమునకు ... లో పోయి అక్కడనిర్లుచముతో కలియు ఇతరవస్తువులనుగురించి పరిశోధనలనుచేసి ... లో అవిశ్వవిద్యాలయపు డి.యస్.సి. డిగ్రీని పొందిరి. తర్వాత ఇండియాకువచ్చి కాశీహిందూవిశ్వవిద్యాలయములో జేరిరి. తర్వాత ... లో పంజాబు విశ్వవిద్యాలయమునకుపోయిరి. అక్కడవారు పిజికల్ కెమిస్ట్రీ ప్రొఫెసరుగాచేరిరి. అక్కడనే వీరుఫిజిక్సు కెమిస్ట్రీలనుగురించిన పరిశోధనసంస్థను విశ్వవిద్యాలయానికి ఏర్పాటు జేసిరి. ఇక్కడనేవీరు వీరితో కలిసి పనిచేసినవారలునుజేసిన పరిశోధనవల్ల ఈ సంస్థ భారతదేశంలో చురుకుగాపనిజేసే రసాయనశాస్త్రపరిశోధనసంస్థలలో ప్రసిద్ధికెక్కెను. ఆహాన కాంతమునకుడుండే ఆకర్షణశక్తికిని పరమాణువుల సంయోగముననుగల సంబంధమును గురించిన వీరిపరిశోధనలు ... వీరికి పేరుతెచ్చినవి. దీనివిషయమై వీరొక గ్రంథమును ... కలిసి రచించగా దానిమాక్మిలన్ కంపెనీవారు ... లో ప్రకటించిరి. సిద్ధాంతమునకు చేసిన ... రసాయనపరిశోధనలనేకములు కూడ జరిగినవి. భారతదేశంలో అనేకపారిశ్రామికసంస్థలు వీరివల్ల చాలవిలువగల సలహాలను పొందినవి, వీరు ప్రతిఫలములను తీసికొన నిరాకరించిరి. ఆయనవల్ల ఆపారిశ్రామికులు సేకరించిన పదిలక్షల రూప్యములు పంజాబువిశ్వవిద్యాలయపు పరిశోధనసంస్థను బలపరచుటకు వినియోగించుట జరిగెను. ... లో సైన్యసంబంధమైన మరియుపరిశ్రమల సంబంధమైన పరిశోధనలను ... ఏప్రిలులో స్థాపించినప్పుడు ఇండియా ప్రభుత్వమువారు వీరిని డైరెక్టరునుగజేసిరి. ఈసంస్థ చాలముఖ్యమైనపని సాధించినది. వీరినిప్పుడు లండనులోని రాయల్ సొసైటీవారు ఫెలోగా చేర్చుకొనినారు. ఈగొప్పగౌరవమునొందిన మొదటి భారతీయరసాయన శాస్త్రవేత్త వీరేయగుచున్నారు.

ఇండియాయెడ చైనా సానుభూతి

కలకత్తా, జూలై ...
"చైనా ప్రభుత్వమున్ను, చైనాప్రజలున్ను ఇండియాస్వాతంత్ర్యముయెడ సానుభూతికలిగియున్నారు. వారలు చైనాస్వాతంత్ర్యమువలెనే ఇండియా స్వాతంత్ర్యమును చైనీయప్రజలను చంపివేయుపరిపాలన సాగించి, ఇప్పుడు ఇండియాకడవద్ద కాచుకొనియున్న జపానీయ దురాక్రమణకాంక్షాలతో పోరాడువలననే లభించగలదు." అని భారతజాతీయ కాంగ్రెసుమహాసభ చే చైనాకుపంపించబడి ఇటీవలనే కలకత్తాకు తిరిగివచ్చిన భారతీయవైద్యాధికార వర్గములో నొకసభ్యుడగు డాక్టర్ బిజయకుమార్ బోస్ గారు తెలిపినారు.
"మాపనిచే మేము చైనీయప్రజలయొక్కయు, చైనీయప్రభుత్వముయొక్కయు ప్రేమ, గౌరవములను సంపాదించినాము. చైనాలో మా పనివల్ల, చైనా,ఇండియాలకు గల సంబంధము మరింత సన్నిహితమైనది. చైనీయసేనలను చైనీయప్రజలను భారతీయప్రజల కృతజ్ఞతకు గుర్తుగా మరొక వైద్యాధికారవర్గమును చైనాకు పంపించవలెనని నా ఉద్దేశ్యమున్నది." అని చెప్పెను.

శాంతికాలములో చైనా ప్రాముఖ్యము

బ్రిటిషువిదేశాంగ మంత్రియగు ఈడెన్ గారు జూలై ... తేదిన లండనులో ... ఒక సభలో ఉపన్యసించుచు యుద్ధానంతరము పూర్వప్రాచ్యదేశములలో క్రమమైనాశాంతిని స్థాపించుటకు తలపెట్టు ప్రయత్నములో చైనాకు ప్రాముఖ్యము ఉండగలదనీ, బ్రిటిషు సామ్రాజ్యమునకును ... రాజ్యమునకును, చైనాకును ... అట్టి శాంతికి ఆధారముగ నుండెదరనీ తెలిపినారు.

డక్కనులో కత్తిపోటు

దక్కను, జూలై ...
నేటిఉదయము ఫరాబాదులో ఒక ముసలివాడు కత్తిపోటుదెబ్బలుతిని ఆస్పత్రిలో మరణించెను.
మరొకడు నేటిమధ్యాహ్నము ఆంపట్టిప్రదేశములో కత్తితో పొడవబడెను.
నిన్న సావర్ ... వద్ద పొడువబడినయతడు ఆస్పత్రిలో నిన్నరాత్రి మరణించెను.
దీనివల్ల ఈనగరములో ఇప్పటిఅల్లరులలో మొత్తము ఒకరు చచ్చిరి, ... మందిగాయపడిరి తేలినారు.
ముఖ్యమైనచోట్లలో నిలువబడియున్న సాయుధపోలీసులు ప్రయాణికులను, మోటారుకారులను, బండ్లను సోదాజేయుచున్నారు.
జిల్లామేజిస్ట్రేటు నేడు తనకడకి ప్రముఖులైన హిందూముస్లిములను పౌరులను పిలిపించి, వారలతో శాంతిస్థాపనవిషయమై మాట్లాడినారు.

'సత్యార్థ' గ్రంథముపై చర్య మానుకొనుట

సింధుప్రభుత్వమువారు 'సత్యార్థ' గ్రంథముపై ఎట్టిచర్యనుగాని గైకొనకుండుటకు నిశ్చయించినట్లు ఒక ప్రభుత్వప్రకటన చేయబడినది.

... హైదరాబాదు ప్రభుత్వమువారు ఈ సంవత్సరపు నగర మునిసిపాలిటి యెన్నికలను అపుదలచేసినారు. సంస్కరణలను ప్రకారము మునిసిపాలిటీ యెన్నికలను అపుదల చేసినారు. సంస్కరణముల ప్రకారము మునిసిపాలిటీయెన్నికలను ముందుచేయనున్నారు. అంతవరకు ఈయెన్నికలు ఆగియుండును.

ప్రతిరోజు ఒక ఆట మాత్రమే సాయంకాలము 4-30 నుండి చూపబడును

చిన్నతనములోనే తల్లితండ్రులను కోలుపోయిన చూడామణి తన పినతల్లియింట్లో యుండును. పినతల్లి సొమ్ముకొరకు ... చేయనున్నంతలో ... పట్టణములలో అమాయిక స్త్రీలకు మాటనిచ్చి, చేరదీసి, తరువాత ... పెట్టుదురో ఇందులో చాలావిశదముగా చూపించనైనది. అట్టిస్త్రీది ఏమాత్రము దోషముండకున్నను సంఘము అట్టివారికి ఎట్టిఅన్యాయము చేయుచున్నదో విశదముగా చూపించనైనది.
మనదేశములోని యువకుల ఉడుకుమోతుతనము, స్త్రీల అమాయకత్వమువలనకలుగు నష్టములు, సలుపబడు దురాచారములు మరియు తరువాత వాటివలనపడుబాధలు, అనుభవించు అవమానములు చాలా విపులముగా చూపించనైనది.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn Editor S. Prathap Reddy, B.A., B.